## ఎస్‌జీటీ – మ్యాథ్స్ కంటెంట్

# సంఖ్యా వ్యవస్థ (Number System)

- సంఖ్యా సిద్ధాంతాలను రూపొందించిన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్. 1729ను రామానుజన్ సంఖ్య అంటారు. సంఖ్యలతో అనేక ప్రయోగాలు చేసిన ఉపాధ్యాయుడు 'దత్తాత్రేయ రామచంద్ర కాప్రేకర్'. '6174' ను 'కాప్రేకర్ స్థిరాంకం' అంటారు. ఈయన డెమ్లో సంఖ్యలు, సెల్ఫ్ సంఖ్యలను రూపొందించారు.
- 0, 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9 అనే సంజ్ఞలను (గుర్తులను) 'అంకెలు' అంటారు. ఇవి ప్రాచీన భారతదేశంలోనే వాడుకలో ఉన్నట్లు చరిత్రకారుల నమ్మకం.
- అంకెలతో ఏర్పడినవి 'సంఖ్యలు'. ఉదా: 58, 107,....
- సంఖ్యలను అక్షరాల్లో రాస్తే దాన్ని 'సంఖ్యామానం' అంటారు. ఉదా: 5286 = ఐదువేల రెండు వందల ఎనభై ఆరు.
- సంఖ్యలను సంజ్ఞలు ఉపయోగించి రాస్తే దాన్ని 'సంజ్ఞామానం' అంటారు. ఉదా: 5+3=8, 3 < 5
- సంఖ్యలను ఒక రేఖ మీద గుర్తించినట్లయితే దాన్ని 'సంఖ్యారేఖ' అంటారు.




### సంఖ్యామాన పద్ధతులు:

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| హిందూ అరబిక్ సంఖ్యామానం | వంద కోట్లు | పది కోట్లు | కోట్లు | పది లక్షలు | లక్షలు | పది వేలు | వేలు | వందలు | పదులు | ఒకట్లు |
| అంతర్జాతీయ (ఆంగ్ల) సంఖ్యామానం | బిలియన్లు | వంద మిలియన్లు | పది మిలియన్లు | మిలియన్ | వంద వేలు | పది వేలు | వేలు | వందలు | పదులు | ఒకట్లు |

10 లక్షలు = 1 మిలియన్ = 1000 వేలు

10 మిలియన్లు = 1 కోటి

100 కోట్లు = 1 బిలియన్ = 1000 మిలియన్లు

మిలియన్ మిలియన్లు = 1 ట్రిలియన్

- ఇచ్చిన సంఖ్యను ఒకట్లు, పదులు, వందలు... మొత్తంగా రాయడాన్ని సంఖ్యా విస్తరణ రూపం అంటారు.
  6372 = 6000+300+70+2
- ఒక అంకెకు 2 విలువలు ఉంటాయి. అవి.. 1) ముఖ విలువ (సహజ విలువ). 2) స్థాన విలువ.
- ఒక అంకెకు స్వతహాగా ఉండే విలువను 'ముఖ విలువ'(సహజ విలువ)అంటారు. ఇది ఎప్పుడూ మారదు.
- సంఖ్యలోని అంకె విలువ అది ఉన్న స్థానాన్ని బట్టి మారుతుంది. దీన్ని 'స్థాన విలువ' అంటారు.
  ఉదా: 4359లో 3 ముఖ విలువ '3', స్థాన విలువ 300
- స్థాన విలువల విధానాన్ని ఉపయోగించిన హిందూ గణిత శాస్త్రవేత్త 'భాస్కరాచార్యుడు'.

### భాజనీయతా సూత్రాలు:

- ఒక సంఖ్య నిశ్శేషంగా భాగితమయ్యేందుకు కావాల్సి న నియమాలను'భాజనీయతా సూత్రాలు' అంటారు.
- ఒక సంఖ్య ఒకట్ల స్థానంలోని అంకె 0, 2, 4, 6 లేదా 8 అయితే ఆ సంఖ్య 2తో నిశ్శేషంగా భాగితమవుతుంది. ఉదా: 42, 520 మొదలైనవి.

www.sakshieducation.com

- ఒక సంఖ్యలోని అంకెల మొత్తం, 3తో నిశ్శేషంగా భా గితమైతే ఆ సంఖ్య 3తోనిశ్శేషంగా భాగితమవుతుంది.
  ఉదా: 117 సంఖ్యలోని అంకెల మొత్తం 1+1+7 = 9 అనేది 3తో నిశ్శేషంగా భాగితమవుతుంది. కాబట్టి 117 కూడా 3తో నిశ్శేషంగా భాగితమవుతుంది.
- ఒక సంఖ్య చివరి రెండు అంకెలతో (ఒకట్ల, పదుల స్థానంలోని) ఏర్పడిన సంఖ్య 4తో నిశ్శేషంగా భాగితమైన ఆ సంఖ్య 4తో నిశ్శేషంగా భాగితమవు తుంది. **ఉదా:** 524, 7916 మొదలైనవి 4తో నిశ్శేషంగా భాగితమవుతాయి.
- ఒకట్ల స్థానంలో 0 లేదా 5 ఉండే సంఖ్యలన్నీ 5తో నిశ్శేషంగా భాగితమవుతుంది. ఉదా: 520, 345 మొదలైనవి. 2, 3లతో నిశ్శేషంగా భాగితమయ్యే సంఖ్యలన్నీ 6తో నిశ్శేషంగా భాగితమవుతాయి.
  **ఉదా:** 7224, 216 మొదలైనవి.
- చివరి 3 అంకెలతో ఏర్పడిన సంఖ్య 8తో భాగితమైన ఆ సంఖ్య 8తో నిశ్శేషంగా భాగితమవుతుంది.
  **ఉదా:** 93624 సంఖ్యలో చివరి 3 అంకెలతో ఏర్పడే సంఖ్య 624 అనేది 8తో నిశ్శేషంగా భాగితమవు తుంది. కాబట్టి 93624 కూడా 8చే నిశ్శేషంగా భాగితమవుతుంది.
- ఒక సంఖ్యలో అంకెల మొత్తం 9తో నిశ్శేషంగా భాగితమైతే ఆ సంఖ్య 9తో నిశ్శేషంగా భాగితమవుతుంది. **ఉదా:** 98 46 సంఖ్యలోని అంకెల మొత్తం 9+8+4+6 = 27 అనేది 9తో నిశ్శేషంగా భాగితమవుతుంది. కాబట్టి 9846 సంఖ్య కూడా 9తో నిశ్శేషంగా భాగితమవుతుంది.
- ఒకట్ల స్థానంలో '0' గల సంఖ్యలన్నీ 10తో నిశ్శేషంగా భాగితమవుతాయి. ఉదా: 4310, 590 మొదలైనవి.
- ఒక సంఖ్యలోని సరిస్థానాల్లోని అంకెల మొత్తం, బేసి స్థానాల్లోని అంకెల మొత్తం సమానం లేదా వాటి తేడా 11 గుణిజం అయితే ఆ సంఖ్య 11తో నిశ్శేషంగా భాగితమవుతుంది. ఉదా: 1) 29843 సంఖ్యలో సరి స్థానాల్లోని అంకెల మొత్తం = 9 + 4 =13; బేసి సంఖ్యలలోని అంకెల మొత్తం 2 + 8 + 3 = 13, ఇవి సమానం కాబట్టి 29843 సంఖ్య 11తో నిశ్శేషంగా భాగితమవుతుంది.
  2) 19091908 సంఖ్యలో సరి స్థానాల్లోని అంకెల మొత్తం = 9 + 9 + 9 + 8 = 35; బేసి స్థానాల్లోని అంకెల మొత్తం = 1 + 0 + 1 + 0 = 2 వీటి భేదం= 35 – 2 = 33, అనేది 11 గుణిజం కాబట్టి 19091908 సంఖ్య 11తో నిశ్శేషంగా భాగితమవుతుంది.

**పాలిన్‌డ్రోమ్ సంఖ్యలు (ద్విముఖ సంఖ్యలు):** కుడి నుంచి ఎడమ వైపు లేదా ఎడమ నుంచి కుడివైపు మార్చి రాయగా సంఖ్య మారదు. వీటిని పాలిన్‌డ్రోమ్ సంఖ్యలు అంటారు.

**ఉదా:** 1221, ఇలాంటి సరి అంకెలు గల పాలిన్‌డ్రోమ్ సంఖ్యలు 11తో నిశ్శేషంగా భాగితమవుతాయి.

- కారణాంకం(భాజకం): ఒక సంఖ్యను నిశ్శేషంగా భాగించే మరో సంఖ్యను ఆ సంఖ్య 'కారణాంకం' అంటారు.
  **ఉదా:** 24 కారణాంకాలు 1, 2, 3, 4, 6, 8, 12, 24
- ప్రతి సంఖ్యకు కచ్చితంగా 1, అదే సంఖ్య కారణాంకాలుగా ఉంటాయి. ఒకసంఖ్య కారణాంకాలు పరిమితం.
- 1, అదే సంఖ్య కారణాంకాలుగా కలిగిన సంఖ్యలను ప్రధాన సంఖ్యలు అంటారు.
  **ఉదా:** 2, 3, 5, 7, 11, 13, 17, 19, 23, 29, 31, 37, 41, 43, 47, 53, 59, 61, 67, 71, 73, 79, 83, 89, 97 (1 00 లోపు).
- సరి ప్రధాన సంఖ్య 2. 100 లోపు గల మొత్తం ప్రధాన సంఖ్యలు 25. ప్రధాన సంఖ్యలను కనుగొనేందుకు ఒక పద్ధ తిని 'ఎరటోస్తనీస్' అనే గ్రీకు శాస్త్రవేత్త కనుగొన్నాడు. దీన్ని 'ఎరటోస్తనీస్ జల్లెడ' పద్ధతి అంటారు.
- 1, అదే సంఖ్య కాకుండా వేరే కారణాంకాలు గల సంఖ్యలను సంయుక్త సంఖ్యలు అంటారు.
  **ఉదా:** 4, 6, 8, 9, 10, 12, ... మొదలైనవి.
- 1 ప్రధాన సంఖ్య కాదు, సంయుక్త సంఖ్య కాదు.

- 2 భేదంగా గల వరుస ప్రధాన సంఖ్యలను 'కవల ప్రధాన సంఖ్యలు' అంటారు.

  **ఉదా:** 3, 5; 5, 7; 11, 13; 41, 43 మొదలైనవి.

- ఏవైనా రెండు సంఖ్యలకు 1 తప్ప వేరే సామాన్య (ఉమ్మడి) కారణాంకాలు లేకపోతే వాటిని పరస్పర ప్రధా న సంఖ్యలు లేదా సాపేక్ష ప్రధాన సంఖ్యలు అంటారు

  **ఉదా:** 3, 5; 3, 8; 8,11 మొదలైనవి.

- ప్రధాన సంఖ్యలన్నీ సాపేక్ష ప్రధాన సంఖ్యలు, కానీ సాపేక్ష ప్రధాన సంఖ్యలన్నీ ప్రధాన సంఖ్యలు కావు.

**అంకగణిత ప్రాథమిక సిద్ధాంతం:** ప్రతి సంయుక్త సంఖ్యను దాని ప్రధాన సంఖ్యల ఘాతాల లబ్ధంగా రాయవచ్చు.

ఉదా: $360 = 2 \times 2 \times 2 \times 3 \times 3 \times 5 = 2^3 \times 3^2 \times 5^1$

- ఏదైనా ఒక సంఖ్య కారణాంకాల మొత్తం, ఆ సంఖ్యకు రెట్టింపైతే ఆ సంఖ్యను 'పరిపూర్ణ సంఖ్య' లేదా 'శుద్ధ సంఖ్య' అంటారు.

  **ఉదా:** 28 కారణాంకాలు 1, 2, 4, 7, 14, 28. వీటి మొత్తం 56. ఇది 28 సంఖ్యకు రెట్టింపు. కాబట్టి 28ను పరిపూర్ణ సంఖ్య అంటారు.

- ఒక సంఖ్య 'n'ను $n = a^p, b^q, c^r$... a, b, cలు విభిన్న ప్రధానాంకాలు అయితే n కారణాంకాల సంఖ్య = $(p + 1)(q + 1)(r + 1)$

  **ఉదా:** $28 = 2^2 \times 7^1$ అని రాస్తే 28 కారణాంకాల సంఖ్య = $(2+1)(1+1) = 6$

  ఒక సంఖ్య'n'ను $n = a^p, b^q, c^r$...a, b, c లు విభిన్న ప్రధానాంకాలు అయితే 'n' కారణాంకాల మొత్తం

  $$\left(\frac{a^{p+1}-1}{a-1}\right)\left(\frac{b^{q+1}-1}{b-1}\right)\left(\frac{c^{r+1}-1}{c-1}\right)$$

  **ఉదా:** $28 = 2^2 \times 7^1$ అయితే 28 కారణాంకాల మొత్తం

  $$\left(\frac{2^{2+1}-1}{2-1}\right)\left(\frac{7^{1+1}-1}{7-1}\right)=\left(\frac{7}{1}\right)\left(\frac{48}{6}\right)=56$$

- ఒక సంఖ్యను 1, 2, 3, ... సంఖ్యలతో గుణించగా వచ్చే లబ్ధాలను గుణిజ సంఖ్యలు అంటారు.

  **ఉదా:** 4 గుణిజాలు 4, 8, 12, 16, ... ఒక సంఖ్య గుణిజాలు అపరిమితం.

- రెండు లేదా అంతకంటే ఎక్కువ సహజ సంఖ్యల సామాన్య గుణిజాల్లో అన్నిటికంటే చిన్నదాన్ని ఆ సంఖ్యల 'కనిష్ఠ సామాన్య గుణిజం' (క.సా.గు) అంటారు. ఉదా: 4, 6ల క.సా.గు = 12

- రెండు లేదా అంతకంటే ఎక్కువ సహజ సంఖ్యల సామాన్య భాజకాలలో అన్నిటికంటే పెద్ద సంఖ్యను గరిష్ఠ సామాన్య భాజకం (గ.సా.భా) అంటారు.

  **ఉదా:** 4, 6ల గ.సా.భా = 2

- రెండు సంఖ్యల లబ్ధం = క.సా.గు ☓గ.సా.భా

- 2తో భాగిస్తే శేషం '0' వచ్చే సంఖ్యలను 'సరిసంఖ్యలు' అంటారు. ఉదా: 2, 4, 6...

- 2తో భాగిస్తే శేషం '1' వచ్చే సంఖ్యలను 'బేసి సంఖ్యలు' అంటారు. ఉదా: 1, 3, 5......

  సహజ సంఖ్యా సమితి N = { 1, 2, 3, 4, ....}

  పూర్ణాంకాల సమితి W = { 0, 1, 2, 3, 4, ....}

  పూర్ణ సంఖ్యా సమితి Z = { ....–3, –2, –1, 0, 1, 2, 3, ....}

- రెండు విభిన్న సహజ సంఖ్యలు, లేదా పూర్ణాంకాలు లేదా పూర్ణ సంఖ్యల మధ్య పరిమితమైన సంఖ్యలు ఉంటాయి.
- p, qలు పూర్ణ సంఖ్యలు, $q \neq 0$ అయితే p/q రూపంలో రాయగల సంఖ్యలను అకరణీయ సంఖ్యలంటారు. భిన్నాలన్నీ అకరణీయ సంఖ్యలే.

  ఉదా: $\frac{3}{5}, \frac{9}{1}, \frac{-12}{7}$, మొదలైనవి
- అంతమయ్యే లేదా ఆవర్తనమయ్యే దశాంశ భిన్నాలను అకరణీయ సంఖ్యలు అంటాం. అకరణీయ సంఖ్యా సమితిని Q తో సూచిస్తారు.

**అంతమయ్యే దశాంశ భిన్నాలు:**

$\frac{2}{5} = 0.4, \frac{1}{8} = 0.125$ మొదలైనవి.

**అంతంకాని ఆవర్తనమయ్యే దశాంశభిన్నాలు:**

$\frac{1}{3} = 0.333... = 0.\overline{3}$

అంతం కాని ఆవర్తనమయ్యే దశాంశ భిన్నాలలో ఆవర్తనమయ్యే అంకెల గుంపును 'వ్యవధి' అనీ, అందులోని అంకెల సంఖ్యను 'అవధి' అని అంటాం.

ఉదా: $\frac{7}{15} = 0.4\overline{6}$ వ్యవధి = 6, అవధి = 1

$\frac{5}{13} = 0.\overline{384615}$ వ్యవధి = 384615, అవధి = 6

- అకరణీయ సంఖ్యలు కాని వాటిని (లేదా) p/q రూపంలో రాయలేని సంఖ్యలను (లేదా) అంతం కాని, ఆవర్తనం కాని దశాంశ భిన్నాలను కరణీయ సంఖ్యలు అంటారు. కరణీయ సంఖ్యా సమితిని 'Q'తో సూచిస్తారు.

  ఉదా: $\sqrt{2} = 1.4142...,\ \sqrt{3} = 1.7320...,\ \Pi, e$

- అకరణీయ సంఖ్యలను, కరణీయ సంఖ్యలను కలిపి వాస్తవ సంఖ్యలు అంటారు.

  వాస్తవ సంఖ్యాసమితి $R = Q \cup Q^1$
- రెండు విభిన్న అకరణీయ (లేదా) కరణీయ (లేదా) వాస్తవ సంఖ్యల మధ్య విభిన్న వాస్తవ సంఖ్యలు ఉంటాయి. ఈ ధర్మాన్ని 'సాంద్రతా ధర్మం' అంటారు.
- సంఖ్యారేఖపై ఏ బిందువైనా ఒక అకరణీయ సంఖ్యను గానీ, లేదా  కరణీయ సంఖ్యనుగానీ సూచిస్తుంది.